క్లుప్తంగా

పాఠశాల పనుల పరిశీలన



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండలంలోని మాల్తుమ్మెద ఉన్నత పాఠశాలతో పాటు ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిని మంగళవారం ఎంపీపీ వినీతరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు మనోహర్ రెడ్డి పరిశీలించారు. ఎంపీడీవో పర్బన్న, జీపీ కార్యదర్శి నర్సింలు ఉన్నారు.

ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడికి సన్మానం



ఎల్లారెడ్డి : జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన కంచర్ల బాలకిషన్‌ను ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ నేతృత్వంలో మంగళవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో నూతన జిల్లా అధ్యక్షుడిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సామెల్, నాయకులు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, షెకావత్ అలీ, నాగం సాయిబాబా, గఫార్ పాల్గొన్నారు.

పక్కాగా నల్లాల సర్వే



బిచ్కుంద(జుక్కల్) : మిషన్ భగీరథ నల్లాల ఇంటింటికీ జీపీ కార్యదర్శులు మంగళవారం సర్వే చేస్తున్నారు. హజ్గుల్, ఖద్గాం, శెట్లూర్ గ్రామాల్లో ఎంపీవో మహబూబ్ సర్వేను పరిశీలించారు. మిషన్ భగీరథ నల్లాలు ఉన్న ఇళ్లలోకి వెళ్లి కుళాయి వద్ద ఇంటి యజమానిని నిలబెట్టి ఫొటోలు తీసుకుని యాప్‌లో నమోదు చేయాలని కార్యదర్శిని సూచించారు. సర్వేలో పైపులైన్ లీకేజీ దృష్టికి వస్తే మరమ్మతులు చేసి నీరు కలుషితం కాకుండా చూడాలన్నారు.

ఏడీఏగా లక్ష్మీప్రసన్న



బిచ్కుంద(జుక్కల్) : మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో మంగళవారం ఏడీఏ లక్ష్మీప్రసన్న బాధ్యతలు స్వీకరించారు. చాలా రోజుల నుంచి ఏడీఏ లేకపోవడంతో జిల్లా వ్యవసాయ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న లక్ష్మీ ప్రసన్నను జిల్లా అధికారులు బిచ్కుంద ఏడీఏగా బాధ్యతలు అప్పగించారు.

అధికారుల సహకారం మరువలేనిది



ఎల్లారెడ్డి: ఎంపీపీగా ఐదేళ్ల పాలనలో అధికారులు అందించిన సహకారం తాను ఎప్పటికీ మరువలేనని ఎల్లారెడ్డి ఎంపీపీ కర్రె మాధవి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన మండల పరిషత్ పాలక వర్గ చివరి సర్వసభ్య సమావేశంలో ఆమె అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఉషాగౌడ్ అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. పాలకవర్గాలను సన్మానించారు. ఎంపీడీవో లక్ష్మి, ఎంపీవో ప్రకాష్, ఎంఈవో వెంకటేశం, నీటిపారుదల శాఖ ఏఈ శ్రీకాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలను అందుకోవాలి



మాచారెడ్డి : విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అందుకోవాలని మాచారెడ్డి ఉన్నత పాఠశాల హెచ్ఎం వెంకటాచారి అన్నారు. పాఠశాల విద్యార్థిని జుబేరియా పదవ తరగతిలో 10జీపీఏ సాధించింది. ఇటీవల సీఎంతో ముఖా ముఖి కార్యక్రమంలో భాగంగా వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో సత్కరించారు. హెచ్ఎం వెంకటచారినీ సత్కరించారు.



దోమకొండలో తహసీల్దార్ సంజయ్‌రావ్‌కు ఫిర్యాదులను అందజేస్తున్న బీజేపీ నాయకులు



రాజంపేటలో..



మాచారెడ్డిలో..

ప్రజా ఫిర్యాదులను పరిష్కరించాలి



భిక్కనూరులో..



బీబీపేట ఎంపీడీవో పూర్ణచంద్రోదయ కుమార్‌కు వివరాలు అందజేస్తున్న బీజేపీ నాయకులు

- ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గ్రామాల్లో ఫిర్యాదుల పెట్టెలు ఏర్పాటు
- ఫిర్యాదులను అధికారులకు అందించిన బీజేపీ నాయకులు

బీబీపేట : నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి గ్రామగ్రామాన ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెలో బీబీపేట మండలానికి సంబంధించి ప్రజలు వేసిన ఫిర్యాదుల వివరాలను తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో పూర్ణచంద్రోదయ కుమార్‌కు మంగళవారం బీజేపీ నాయకులు అందజేశారు. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డి ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటుచేశారని ఎన్నికల కోడ్ దృష్ట్యా అధికారులకు ఫిర్యాదులు ఇవ్వడం సాధ్యం కాలేదన్నారు. తహసీల్దార్‌కు 8 ఫిర్యాదులు, ఎంపీడీవోకు 23 ఫిర్యాదులు అందాయన్నారు. మండల బీజేపీ అధ్యక్షుడు రంజిత్‌గౌడ్, నాయకులు రాజు, ప్రవీన్, దేవరాజ్‌గౌడ్, శివ, సురేష్, రాజాగౌడ్ పాల్గొన్నారు.

దోమకొండ : మండలంలోని వివిధ గ్రామాల్లో రేవెన్యూ, రేషన్‌కార్డులకు సంబంధించిన ఫిర్యాదులను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం బీజేపీ నాయకులు తహసీల్దార్ సంజయ్‌రావ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ కుంట లక్ష్మారెడ్డి మాట్లాడారు. ఫిర్యాదుల బాక్సుల్లో ఫిర్యాదుల వివరాలను ఎంపీడీవో రమేశ్‌కు అందించామన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు మద్దురి భూపాల్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు చింతల రాజేష్ నాయకులు తదితరులున్నారు.

రాజంపేట : ఎమ్మెల్యే కేవీఆర్ ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెల్లో వేసిన ఫిర్యాదుల వివరాలను మంగళవారం మండల కేంద్రంలో తహసీల్దార్,ఎంపీడీవో, ఎంపీవోలకు బీజేపీ నాయకులు అందజేశారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మండలానికి సంబంధించి తహసీల్దార్‌కు 17 ఫిర్యాదులు, ఎంపీడీవో నాలుగు ఫిర్యాదులు వచ్చాయన్నారు. మండల అధ్యక్షుడు పిట్లశ్రీను, నాయకులు గంగారెడ్డి, సంపత్ రెడ్డి తదితరులున్నారు.

భిక్కనూరు : మండలంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెలో నమోదైన ఫిర్యాదుల వివరాలను బీజేపీ నేతలు మంగళవారం భిక్కనూరు తహసీల్దార్ శివప్రసాద్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్‌కు అందజేశారు. భూములకు సంబంధించి 103 ఫిర్యాదులు, రేషన్‌కార్డులకు సంబంధించి 4, పారిశుధ్యంపై 12 ఫిర్యాదులు, పింఛన్లకు సంబంధించి 35 ఫిర్యాదుల వివరాలను ఎంపీడీవోకు అందజేశారు. బీజేపీ మండల ఇన్‌చార్జి శ్రీధర్‌రెడ్డి, నేతలు రమేశ్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లింగం, సింగం శ్రీనివాస్, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

మాచారెడ్డి : గ్రామాల్లో ఇటీవల ఎమ్మెల్యే కేవీఆర్ ఏర్పాటు చేసిన ఫిర్యాదు పెట్టెల్లోని సమస్యలను పరిష్కరించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పొన్నాల వెంకట్ రెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం మాచారెడ్డి, పాల్వంచ మండలాల తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు. ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు తోట బాల్ రాజు, జిల్లా కార్యదర్శి నరసింహాచారి, మాచారెడ్డి, పాల్వంచ మండల అధ్యక్షులు బూస సురేష్, పోసు అనిల్ తదితరులున్నారు.

'మధ్యాహ్న' బిల్లులు చెల్లించాలి



బాన్సువాడలో ఆర్డీవో రమేశ్ రాథోడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు

బాన్సువాడ/బాన్సువాడ రూరల్ : పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన పథకం బిల్లులు వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు డిమాండ్ చేశారు. సోమవారం బాన్సువాడలో ఆర్డీవో రమేశ్ రాథోడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మధ్యాహ్న భోజనం పథకం పెండింగ్‌లో ఉన్న రూ. 8 కోట్ల బిల్లులు వెంటనే విడుదల చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు ముస్తఫా, నీలాబాయి, స్వరూప, మల్లమ్మ, సాయన్న, జమున, సంకుబాయి తదితరులు ఉన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం



దోమకొండ : దోమకొండ గ్రామంలోని నల్ల పోచమ్మ గుడికి గ్రామానికి చెందిన దేవరగట్టు శ్రీనివాస్ మంగళవారం రూ. 40 వేలు అమ్మవారి ఆలయ అభివృద్ధికి అందజేశారు. గుడి ఎదుట షెడ్ నిర్మాణానికి ఆయన విరాళాలను ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆశశెట్టి పోషయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు పన్యాల బాపు రెడ్డి బుర్రి రవికుమార్ ప్రధాన కార్యదర్శి బొమ్మర శ్రీనివాస్ కోశాధికారి కదిరే మోహన్ రెడ్డి, ప్రతినిధులు కానుగంటి నాగరాజ్ తదితరులున్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



కార్మికులతో మాట్లాడుతున్న రాజనర్సు

కామారెడ్డి టౌన్ : మున్సిపాలిటీల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాజనర్సు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సానిటేషన్ కార్యాలయం ఎదుట కార్మికులతో మాట్లాడారు. యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కార్మికుల డిమాండ్‌ల సాధన కోసం ఈనెల 11 నుంచి 15వ తేదీ వరకు మున్సిపల్ కమిషనర్లకు వినతిపత్రాలు, 18 నుంచి 22వ తేదీల్లో ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లకు వినతిపత్రాలు ఇవ్వాలన్నారు. 26వ తేదీన కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ మహబూబ్ అలీ, కార్మికులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

అడ్లూర్‌లో అమ్మవార్లకు బోనాలు



కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి పట్టణ పరిధిలోని అడ్లూర్ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ అమ్మవార్లకు భక్తి శ్రద్ధలతో బోనాలను ఊరేగించి సమర్పించారు. డప్పువాయిద్యాలు, డీజే చప్పుళ్లు, నృత్యాలు, పూనకాలతో బోనాలను గ్రామ వీధుల గుండా గ్రామ అమ్మవార్ల దేవాలయాలు శ్రీ ముత్యాలమ్మ, చిలకలమ్మ, బొమ్మలమ్మ, పెళ్లి పోచమ్మ, నల్లపోచమ్మ, శ్రీలస్మమ్మల వరకు ఊరేగించారు. మొక్కులు తీర్చుకున్నారు.

పురాతన హనుమాన్ ఆలయ వార్షికోత్సవం



కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి పెద్దబజార్ శ్రీపురాతన అంజనేయ స్వామి ఆలయం ప్రథమ వార్షికోత్సవం మంగళవార భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వేదపండితులు గంగవరం అంజనేయశర్మ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు, అన్నదానం చేశారు.

స్కూళ్లలో పుస్తకాలు విక్రయించకుండా చూడాలి



ఎల్లారెడ్డి : ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు విక్రయించకుండా చూడాలని ఎల్లారెడ్డి ఏంఈవో వెంకటేశంకు ఏబీవీపీ నాయకులు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. మండలంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు విక్రయిస్తూ విద్యను వ్యాపారంగా చేస్తున్నారని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ చరణ్ విమర్శించారు. డిగ్రీ కళాశాల సమస్యలను తక్షణం పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ మండల శాఖ అధ్యక్షులు జాషువా, కార్యదర్శి వంశీ, నాయకులు సాయికిరణ్, ప్రకాష్, వెంకట్, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

విత్తనాలను అధిక ధరలకు విక్రయించవద్దు



కామారెడ్డి రూరల్ : విత్తనాలు, ఎరువులు ఎవరైనా అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారిణి భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం కామారెడ్డి పట్టణంలోని ఇన్పుట్ డీలర్ షాప్‌లను కామారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారిణి భాగ్యలక్ష్మి తనిఖీ చేశారు. రశీదులను తనిఖీ చేశారు. ఎవరైనా అధిక ధరలకు విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీల్లో కామారెడ్డి సహాయ సంచాలకురాలు అపర్ణ, ఏవో శ్రీనివాస్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

బోధనలో ప్రభుత్వ పాఠశాలలే బెస్ట్




విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు, నాగిరెడ్డిపేటలో..

ఎల్లారెడ్డి : ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నేడు విద్యాబోధన జరుగుతుందని ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలే బెస్ట్ అని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు అన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెలుట్లపేట గ్రామ పాఠశాలలో ఆయన మంగళవారం విద్యార్థిని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు యూనిఫాంలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం నామోషీగా భావిస్తున్నారని నేడు రాజకీయాల్లో ఉన్న ప్రముఖ నాయకులు ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు పాలన యంత్రాంగంలో ముఖ్య భూమిక పోషిస్తున్న అధికారులు ఎందరో ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివి పైకి వచ్చిన వారిని అన్నారు. తాను సైతం ప్రభుత్వ పాఠశాలలోనే ప్రాథమిక విద్య అభ్యసించానని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, ఎంపీపీ మాధవి, ఎంఈఓ వెంకటేశం, ఈజీఎస్ ఏపీఎం ప్రసన్న రాణి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కురుమ సాయిబాబా, స్థానిక నాయకులు గణపతి తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేటలో..

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : చదువుతో ఎవరైనా భవిష్యత్తులో ఉన్నతస్థాయికి చేరవచ్చని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు పేర్కొన్నారు. నాగిరెడ్డిపేట మండలకేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినులకు మంగళవారం ఆయన యూనిఫాంలతోపాటు నోటుబుక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు ప్రతిఒక్కరిని ఉన్నతస్థాయికి చేరుస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వినీత, జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, మైనార్టీ లధ్యక్షుడు ఇమామ్, నాయకులు కిష్టయ్య, విఠల్‌రెడ్డి, బోయిని విఠల్, రాంచందర్‌రెడ్డి, లక్ష్మణ్, సురేందర్‌గౌడ్, నర్సింహారెడ్డి, గులామ్, సాయాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాల చిన్నారుల సర్వే



పిట్లం(జుక్కల్): మండల కేంద్రంలో, మండలంలోని గ్రామాలలో మండల విద్యాధికారి దేవిసింగ్ ఆధ్వర్యంలో సర్వే చేసి 6 మంది ప్రత్యేక అవసరాల పిల్లలను గుర్తించినట్లు భవిత సెంటర్ ప్రత్యేక ఉపాధ్యాయులు గంగాధర్, కమల్ కిషోర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని భవిత సెంటర్‌కు మొత్తం 16 మందిని గుర్తించామని, వారికి ఉచిత పుస్తకాలు, దుస్తులతో పాటు ప్రతినెలా 500 నగదు వారి ఖాతాలో వేస్తామన్నారు.

గోవధను అరికట్టాలి



రామారెడ్డి : 1977 చట్టంను అనుసరించి రామారెడ్డి మండలం వ్యాప్తంగా గోవధను పూర్తిస్థాయిలో అరికట్టాలని వీహెచ్‌పీ బజరంగ్‌దళ్ కార్యకర్తలు రామారెడ్డి పోలీసులకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీ కార్యకర్తలు మాట్లాడుతూ మైనార్టీల పండుగ సందర్భంగా చట్టానికి విరుద్ధంగా విచ్చలవిడిగా గోవధకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని, గోహత్యలను నిర్మూలించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు.

మత్స్యకారుల సహకార సంఘం సమావేశం



కామారెడ్డి క్రైం : కామారెడ్డి జిల్లా మత్స్యకారుల సహకార సంఘం నూతన భవనం నిర్మాణం కోసం అవసరమైన నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్‌ను కోరనున్నట్లు జిల్లా అధ్యక్షుడు గాదం సత్యనారాయణ అన్నారు. కామారెడ్డి కలెక్టరేట్‌లో జిల్లా మత్స్యకారుల సహకార సంఘం మొదటి కార్యవర్గ సమావేశం మంగళవారం జరిగింది. జిల్లా మత్స్య సహకార సంఘం కామారెడ్డి పేరుతో నూతన ఉమ్మడి సేవింగ్స్ ఖాతాను ప్రారంభించే విషయంపై సభ్యులతో చర్చించినట్లు తెలిపారు. మత్స్యకారుల సహకార సంఘం మేనేజింగ్ డైరెక్టర్ కె వరదారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పసుపుల సాయిలు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

చిన్నారుల ఎదుగుదలకు ప్రాముఖ్యత ఇవ్వాలి



నిజాంసాగర్(జుక్కల్) : తల్లులతో పాటు చిన్నారుల ఎదుగుదలకు ప్రాముఖ్యతను ఇవ్వాలని ఐసీడీఎస్ స్టేట్ కో ఆర్డినేటర్ నరసింహా అన్నారు. మంగళవారం మండలంలోని అచ్చంపేట గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రాలను సెంట్రల్ టీం బృందం సందర్శించారు. ఈ సందర్భంగా స్టేట్ కో ఆర్డినేటర్ మాట్లాడుతూ నెల, నెలా చిన్నారుల బరువులు, ఎత్తులు తీస్తు రిజిష్టర్లల్లో సక్రమంగా నమోదు చేయాలన్నారు. బాన్సువాడ ఐసీడీఎస్ సీడీపీవో కళావతి, స్థానిక సూపర్ వైజర్ లక్ష్మి, అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు రోజ, విజకుమారి, నాగమణి తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో చిన్న సంఘాలు అభివృద్ధి చెందాలి



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : గ్రామాలలో చిన్న సంఘాలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలని సీసీ రమేశ్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ సమాఖ్య కార్యాలయంలో మంగళవారం గ్రామ సమాఖ్య సమావేశాన్ని నిర్వహించారు. ఆర్థిక లావాదేవీలపై చర్చించుకున్నారు. ప్రతినెలా 10తేదీలోపు శ్రీనిధి, బ్యాంకు లింకేజీ రుణాలు చెల్లించేలా తీర్మాణాలు చేశారు. అర్హులైన గ్రూపులకు రుణాలు బ్యాంకులింకేజి, శ్రీనిధిరుణాలు పొందాలన్నారు. ముఖ్యంగా పాడి పశువులు పెంచేందుకు శ్రీనిధిద్వారా రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో వీవోఏలు, పాదపుసంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మట్టి శివలింగాల తయారీ



భిక్కనూరు : ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని వారణాసి (కాశీ)లో ప్రతిష్ఠించే కోటి మట్టి శివలింగాల ప్రతిష్ఠాపనకు అవసరమైన మట్టి శివలింగాలను భిక్కనూరు నగరేశ్వరాలయంలో 43,251 తయారు చేశారు. 21 రోజులుగా మహిళలు నిష్టలతో ఈ మట్టి శివలింగాల తయారీలో భాగస్వాములయ్యారు. మంగళవారం మట్టి శిలింగాల తయారీ ముగింపు కార్యక్రమంలో భాగంగా మట్టి శిలింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లింగాలను ప్రత్యేక వాహనంలో ఈ మట్టి శివలింగాలను ప్రత్యేక వాహనంలో కాశీకి తరలించనున్నట్లు తయారి కేంద్రం ఇన్‌చార్జి చీకోటి ప్రభాకర్ తెలిపారు. పూజ కార్యక్రమం అనంతరం చీకోటి ప్రభాకర్ దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

బడివైపు తొలిఅడుగు..

పాఠశాలలు నేడు పున:ప్రారంభమవుతున్నాయి. ఈ సందర్భంగా తమ చిన్ననాడు మొదటిరోజు బడికి వెళ్లిన సందర్భంగా జ్ఞాపకాలను ఎస్సై 'సాక్షి'తో పంచుకున్నారు.

మొదటి రోజు అల్లరిచేశా..



నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మాది సిద్దిపేట జిల్లా మార్కూక్ మండలం చేబర్తి గ్రామం. అక్కడే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అమ్మతో పాటు మొదటి రోజు వెళ్లాను. మొదటి రోజు చేసిన అల్లరిని ఇప్పటికీ అమ్మ చెబుతూ ఉంటుంది. మొదటిరోజు స్కూల్‌కు వెళ్లిన ఆ రోజులను గుర్తు చేసుకుంటే ఆనందంగా ఉంటుంది.

– లావణ్య, ఎస్సై నస్రుల్లాబాద్

సంక్షిప్తం

నేడు విద్యుత్ వినియోగదారుల సమావేశం

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో బుధవారం సదాశివనగర్, రామారెడ్డి, మాచారెడ్డి, వెల్పుగొండ విద్యుత్ సబ్ స్టేషన్‌ల పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సమావేశం నిర్వహించనున్నట్లు డీఈ సాలియా నాయక్ తెలిపారు. ఉదయం 10 గంటల 30 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఇట్టి సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

బీబీపేట : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫస్టియర్‌కు గాను అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైనట్లు ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ మొదటి ఫస్టియర్‌లో సీఈసీ, హెచ్ఈసీ, ఎంపీసీ, బైపీసీలో సీట్లు అందుబాటులో ఉన్నాయని టీఎస్ఎస్ఆర్ పాఠశాలలో కొనసాగుతున్నటువంటి కళాశాలలో సిబ్బంది అందుబాటులో ఉంటారని అడ్మిషన్లు పొందుటకు విద్యార్థులు కళాశాలకు రావాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

14న బీర్కూర్ తైబజార్‌కు వేలం

బాన్సువాడ : ఈనెల 14న బీర్కూర్ జీపీ తైబజార్‌కు వేలం వేయనున్నట్లు ప్రత్యేక అధికారి శ్రీలత తెలిపారు. 2024–25కు గాను వేలంపాట నిర్వహిస్తున్నామని అన్నారు. తైబజార్ వేలం పాటల పాల్గొనే కాంట్రాక్టర్లు రూ. 50 వేల డిపాజిట్ చేయాల్సి ఉంటుందని ఆమె అన్నారు.

అనాథకు నిత్యావసర వస్తువుల అందజేత



భిక్కనూరు : మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద అనాథ అయిన నాగుల కుర్మ గంగయ్యకు మెజీషియన్ సంతోష్ దుస్తులు, నిత్యావసర వస్తువులను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగయ్య నిరుపేద అని తెలుసుకుని ఆయనకు సహాయ సహకారాలు అందించామన్నారు.

చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని పద్మాజీవాడి గ్రామ స్టేజీ వద్ద మంగళవారం చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రజక సంఘం జిల్లా అధ్యక్షుడు రాజయ్య మాట్లాడుతూ ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. విగ్రహదాతలు రాస నర్సయ్య, మిరుదొడ్డి సాయవ్వల జ్ఞాపకార్థం వారి బంధువులు లక్ష్మణ్, సంతోష్‌ను అభినందించారు. మాజీ సర్పంచ్‌లు మడిపెద్ది కవిత ఆనంద్, లింగారెడ్డి,చ రజక సంఘం మండలాధ్యక్షుడు తిమ్మజాడ రాజన్న, ఆశన్న, రాజు తదితరులున్నారు.

విద్యార్థులను స్కూళ్లకు పంపాలి

మద్నూర్(జుక్కల్) : బడీడు పిల్లలను ఖచ్చితంగా పాఠశాలకు పంపించాలని హెచ్ఎం ప్రకాశ్ అన్నారు. మండలంలోని దన్నూర్ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశంలో మాట్లాడారు. పాఠశాలలు పున:ప్రారంభం అవుతున్న సందర్భంగా స్కూళ్లకు పంపాలన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి ఇమ్రాన్, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులున్నారు.